www.kalamjyothi.com
# కలంజ్యోతి
రేపటి కోసం
శనివారం 11.01.2025



ఉత్తర ద్వారం నుంచి దర్శనమిస్తున్న భద్రాద్రి రామయ్య


పద్మాక్షి దేవి

# ఉత్తర ద్వారా దర్శనం
# మోక్షమార్గం

- నారాయణుడి నామస్మరణలతో మార్మోగుతున్న ఆలయాలు
- రాష్ట్ర వ్యాప్తంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు.. వేలాదిగా తరలివచ్చిన భక్తజనం

రాష్ట్ర వ్యాప్తంగా వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఉత్తర ద్వారం గుండా విష్ణుమూర్తిని దర్శించుకునేందుకు శుక్రవారం తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాల దగ్గర బారులుదీరారు. పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పిస్తున్నారు. శుక్రవారం విష్ణువును దర్శించుకుంటే వైకుంఠ ప్రాప్తి లభిస్తుందని భక్తుల నమ్మకం.

– కలంజ్యోతి ప్రతినిధి




# రాష్ట్ర ప్రగతికి డ్రై పోర్టు
## సీఎం రేవంత్ రెడ్డి

- పరిశ్రమల స్థాపనకు తెలంగాణ సరైన ఎంపిక
- ప్రభుత్వ ప్రోత్సాహకాలను పారిశ్రామిక వేత్తలు అందిపుచ్చుకోవాలి

**కలంజ్యోతి, హైదరాబాద్ :** తెలంగాణ ప్రగతికి డ్రై పోర్టు నిర్మాణానికి యోచిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. పారిశ్రామిక వేత్తలు తెలంగాణలో పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను అందిపుచ్చుకుని భారీగా పెట్టుబడులు, పరిశ్రమలకు ముందుకు రావాలన్నారు. మీ భాగస్వామ్యంతో తెలంగాణ దేశంలోనే పారిశ్రామిక ప్రగతిలో నంబర్ వన్‌గా ఎదిగే అవకాశముందన్నారు. తెలంగాణ రైజింగ్ 2050 లక్ష్యం దిశగా ముందడుగు వేస్తుందన్నారు. శుక్రవారం హైదరాబాద్ హైటెక్ సిటీ సీఐఐ గ్రీన్ బిజినెస్ సెంటర్ లో సీఐఐ జాతీయ కౌన్సిల్

మిగతా 2లో

వేళకాని వేళల్లో బెనిఫిట్ షోస్
## అవసరం ఏముంది?


- ఇటీవలి ఉదంతాలు చూసిన తరువాత కూడా మారరా?
- ప్రత్యేక షోలకు అనుమతి ఎందుకు?
- గేమ్ చేంజర్ సినిమా టికెట్ల ధరలు, ప్రత్యేక ప్రదర్శనల పిటిషన్ పై హైకోర్టు

3లో


## కేటీఆర్ పై మరో కేసు!

- బంజారాహిల్స్ పీఎస్‌లో నమోదు
- పోలీసుల ఆదేశాలు పాటించకుండా ర్యాలీ చేశారని అభియోగం

2లో







## ఉత్తర ద్వారా దర్శనం
# మోక్షమార్గం

**కలంజ్యోతి ప్రతినిధి :**

రాష్ట్ర వ్యాప్తంగా వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉత్తర ద్వారంగుం డా విష్ణుమూర్తిని దర్శించుకునేందుకు శుక్రవారం తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాల దగ్గర బారులుదీరారు. పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. శుక్రవారం విష్ణువును దర్శించుకుంటే వైకుంఠ ప్రాప్తి లభిస్తుందని భక్తుల నమ్మకం.

**యాదగిరిగుట్టలో..**

తెలంగాణ ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని స్వామివారి ఉత్తర ద్వార దర్శనం వేడుక వేలాది మంది భక్త జనం మధ్య వైభవంగా సాగింది. శుక్రవారం వేకువ జామున 5: 30గంటలకు స్వామి వారు ఆలయ ఉత్తర రాజగోపురం నుంచి గరుడ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుంచే యాదాద్రీశుడి దర్శనానికి అనుమతినిస్తున్నారు. గరుడ వాహనంపై వాసుదేవుడి రూపంలో స్వామివారి ఉత్తర ద్వార దర్శనం కల్పిస్తున్నారు. స్వామి వారికి గరుడ సేవోత్సవం, తిరువీధి సేవ ఊరేగుతుంది.

స్వామివారి ఉత్తర ద్వార దర్శనం కోసం సుదూర ప్రాంతాల నుంచి చలిని సైతం లెక్క చేయకుండా తరలివచ్చిన భక్తులు ఉత్తర రాజ గోపురం నుంచి శ్రీవారు దర్శనం లభించగానే గోవింద నామస్మరణలతో భక్తీ పారవశ్యంతో పులకించారు. భక్తుల గోవింద నామస్మరణలు, నామో నారసింహ స్మరణలతో యాదగిరి కొండ ప్రతిధ్వనించింది. ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులకు ఇబ్బంది కల్గకుండా లక్ష పుష్పార్చన, ఆర్జిత సేవలు రద్దు చేశారు. దేవస్థానంలో నేటి నుంచి ఈనెల 15 వరకు అధ్యయనోత్సవాలు కొనసాగనున్నాయి. అధ్యయనోత్సవాలు జరిగే 6 రోజుల పాటు ఉదయం, సాయంత్రం పలు అలంకారాల్లో శ్రీలక్ష్మీ నరసింహుడు దర్శనమిచ్చారు.



**భద్రాచలంలో..**

భద్రాచలంలో ఉదయం 5 గంటలకు భక్తులకు సీతారామచంద్ర స్వామివారి దర్శన భాగ్యం కల్పించారు. స్వామి సేవలో తరించేందుకు భక్తులు భారీ ఎత్తున తరలివచ్చారు. గరుడ వాహనంపై వాసుదేవుడి రూపంలో స్వామివారు ఉత్తర ద్వార దర్శనం ఇవ్వనున్నారు. స్వామివారికి గరుడ సేవోత్సవం, తిరువీధిసేవ నిర్వహించారు. రాత్రి తెప్పోత్సవాలన్ని కన్నుల పండువగా నిర్వహించారు. రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.









# కేటీఆర్ పై మరో కేసు

## బంజారాహిల్స్ పీఎస్‌లో నమోదు

**కలంజ్యోతి ప్రతినిధి**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పై మరో కేసు నమోదైంది. ఆయనపై బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు. పోలీసుల ఆదేశాలు పాటించకుండా ర్యాలీ చేశారని అభియోగం మోపారు. అయితే గురువారం ఏసీబీ విచారణకు హాజరైన కేటీఆర్.. బయటికొచ్చిన తర్వాత ర్యాలీతో తెలంగాణ భవన్ కు వచ్చారు. అయితే అనధికారికంగా ర్యాలీ నిర్వహించారంటూ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ర్యాలీ వల్ల భారీగా ట్రాఫిక్ జామ్ అయిందని పేర్కొన్నారు. ఈ క్రమంలో.. ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించినందుకు కేటీఆర్ పై ట్రాఫిక్ పోలీసులు ఫిర్యాదు చేశారు. మరో వైపు గురువారం ఏసీబీ విచారణ అనంతరం ఏసీబీ ఆఫీసు దగ్గర మాట్లాడుతుండగా డీసీపీ అడ్డుకున్నారు. రోడ్డుపై మాట్లాడొద్దని, పార్టీ ఆఫీసుకు వెళ్లి ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడుకోవాలని



కేటీఆర్ కు డీసీపీ సూచించారు. ఈ క్రమంలో.. ఇక్కడ మీడియాతో మాట్లాడితే మీకెందుకు భయమని కేటీఆర్ అన్నారు. అనంతరం.. తెలంగాణ భవన్ కు వచ్చి ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడారు.

# రాష్ట్ర ప్రగతికి డ్రై పోర్టు

▸▸ మొదటిపేజీ తరువాయి

సమావేశాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించా రు. ఈ సందర్భంగా గ్రీన్ బిజినెస్ సెంటర్ లో రేవంత్ రెడ్డి మొక్క నాటారు. అనంతరం సీఎం మాట్లాడుతూ పరిశ్రమల స్థాపనకు తెలంగాణ రాష్ట్రం సరైన ఎంపిక అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫోర్త్ సిటీని ప్రపంచ స్థాయి నగరంగా నిర్మించబోతుందన్నారు. కాలుష్య నివారణకు 3,200 వేల ఈవీ బస్సులు తెచ్చామని, ఈవీ వాహనాలకు రోడ్డు టాక్స్, రిజిస్ట్రేషన్ పన్నులను మినహాయింపు ఇచ్చామన్నారు. గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహిస్తూ సోలార్ విద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తున్నా మన్నారు. హైదరాబాద్ లో 55 కిలోమీటర్ల మూసీ నది పునరుజ్జీవన కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. 2050 ప్రణాళికతో మంచినీటి వసతి ఏర్పాటు చేస్తున్నామన్నారు. 360 కిలోమీటర్ల రీజీనల్ రింగ్ రోడ్డు నిర్మాణం, ఓఆర్ఆర్, త్రిపుల్ ఆర్ మధ్య రేడియల్, లింకు రోడ్ల నిర్మాణం జరుగుతుందన్నారు. రింగ్ రైల్వే ప్రతిపాదనల్లో ఉందన్నారు. మెట్రో రైలును విస్తరిస్తున్నా మన్నారు. ఓఆర్ఆర్, త్రిపుల్ ఆర్ మధ్య పారిశ్రామిక మండళ్లకు మంచి అవకాశముందన్నారు. ఓఆర్ఆర్ ఆవలివైపు గ్రామీణ తెలంగాణ అభివృద్ధికి సంబంధిత పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నామన్నారు. చైనా తరహాలో పారిశ్రామిక క్లసర్లకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు.

## చెరువుల మరమ్మతుకు

# ప్రత్యేక చర్యలు

### ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్

**కలంజ్యోతి, నిర్మల్ :**

ముధోల్ నియోజకవర్గంలో భారీ వర్షాలతో దెబ్బతిన్న చెరువులకు మరమ్మత్తులు చేపట్టి, రైతాంగానికి సాగునీరు అందించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. శుక్రవారం తానూర్ మండలం బెల్ తరోడలో రూ.47లక్షలతో చెరువు మరమ్మతు నిర్మాణ పనులను ప్రారంభించి మాట్లాడారు. చెరువులు దెబ్బతిన్న విషయాన్ని అసెంబ్లీలో ప్రస్తావించినట్లు తెలిపారు. ప్రభుత్వం దశలవారీగా నిధులు మంజూరు చేస్తుందన్నారు. సిరాల ప్రాజెక్టు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయన్నారు. అలాగే తానూర్ మండలం హిప్నెల్లి చెరువు మరమ్మతుకు రూ.1కోటి నిధులు అవసరమవుతాయని అన్నారు. వచ్చే జూన్ వరకు పనులు పూర్తి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి, జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్కకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



# పరికి చెరువును కాపాడాలి

### సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్

**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్ :**

కుత్బుల్లాపూర్ మండల జగద్గిరిగుట్ట, గాజులరామారం డివిజన్లలో విస్తరించి ఉన్న పరికి చెరువును కాపాడాలని హైడ్రా కార్యాలయంలో కమిషనర్ రంగనాథ్ కు సీపీఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ లెక్కల ప్రకారం పరికి చెరువు 45 ఎకరాలుగా ఉందని, కాని ప్రస్తుతం 15 ఎకరాలు కూడా లేదన్నారు. ఇప్పటికైనా హైడ్రా స్పందించి పరికి చెరువును పూడ్చి వేసి మన్సూమ్ కన్స్ట్రక్షన్స్ చేపట్టిన నిర్మాణాలను నిలిపివేయాలని కోరారు. రాజీవ్ గృహకల్ప, భూదేవి హిల్స్ పేరుతో చెరువును పూడ్చివేసి లక్షలకు విక్రయిస్తున్న బాలకృష్ణ వల్ల కూడా చెరువు కబ్జాకు గురైందదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకొంటే కనీసం 15 ఎకరాల విస్తీర్ణాన్ని కాపాడుకోగలుగుతామన్నారు. లేకపక్షంలో కొద్దినెలలో అక్కడ చెరువు ఆనవాళ్లు కూడా కనిపించకుండా మొత్తం అన్యక్రాంతం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో స్పందించిన హైడ్రా కమిషనర్ వెంటనే పరికి చెరువును సర్వే చేయించి, హద్దులు గుర్తించి శశ్వాత ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ కార్యవర్గ సభ్యులు హరినాథ్ రావ్, ప్రజా నాట్యమండలి అధ్యక్షుడు ప్రవీణ్, సీపీఐ నాయకులు మహేందర్, ప్రభాకర్, సోమన్న పాల్గొన్నారు.






వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల తిరుపతి వేంకటేశ్వర స్వామిని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కుటుంబ సమేతంగా శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దొంతి మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులు తెలంగాణ ప్రజలపై ఉండాలని, సిరిసంపదలతో ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు.
– కలంజ్యోతి, చెన్నారావుపేట

# శ్రీవారిని దర్శించుకున్న దొంతి


## వేళకాని వేళల్లో బెనిఫిట్ షోస్

# అవసరం ఏముంది?

**కలంజ్యోతి, హైదరాబాద్**




గేమ్ చేంజర్ సినిమా టికెట్ల ధరలు, ప్రత్యేక ప్రదర్శనలపై తెలంగాణ హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన దృష్ట్యా సినిమా ప్రత్యేక షోలకు అనుమతిపై న్యాయస్థానం అసంతృప్తి వ్యక్తం చేసింది. బెనిఫిట్ షోలు రద్దు చేశామంటూ ప్రకటించి, ప్రత్యేక షోలకు అనుమతి ఇవ్వడం ఏమిటని ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. అర్ధరాత్రి ఒంటిగంట దాటిన తర్వాత తెల్లవారుజామున షోలకు అనుమతి ఇవ్వడంపై పునఃసమీక్షించాలని తెలిపింది. ఈ నేపథ్యంలో హోమ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. భారీ బడ్జెట్‌తో సినిమాలు తీసి ప్రేక్షకుల నుంచి వసూలు చేయాలనుకోవడం సరికాదని పేర్కొంది. సినిమాలకు వచ్చే ప్రేక్షకుల భద్రతను దృష్టిలో పెట్టుకొని బెనిఫిట్, ప్రత్యేక షోలకు అనుమతించొద్దని ధర్మాసనం సూచించింది. ఈ క్రమంలోనే తదుపరి విచారణ ఈ నెల 24వ తేదీకి రాష్ట్ర హైకోర్టు వాయిదా వేసింది. కాగా, గేమ్ చేంజర్ సినిమా టికెట్ ధరల పెంపు, స్పెషల్ షోలపై తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైన విషయం తెలిసిందే. తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 8న ఇచ్చిన సినిమా టికెట్ ధరల పెంపు, బెనిఫిట్ షోలకు అనుమతిస్తూ జారీ చేసిన ఉత్వర్వులను సవాల్ చేస్తూ గొర్ల భరత్ రాజ్ లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. జస్టిస్ బి.విజయ్‌సేన్ రెడ్డి గురు, శుక్రవారాల్లో విచారణ చేపట్టారు. ఈ మేరకు తదుపరి విచారణను వాయిదా వేశారు.



# జిల్లాను ప్రథమం స్థానంలో నిలపాలి

### డీఈవో రామారావు

**కలంజ్యోతి, నిర్మల్ :** రాబోయే పదో తరగతి పరీక్షల్లో జిల్లాను మరోసారి ప్రథమంలో నిలపాలని డీఈఓ రామారావు అన్నారు. మంజులాపూర్ ఉన్నత పాఠశాలను ఆయన శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలకు క్రమం తప్పకుండా రావాలన్నారు ఉదయం సాయంత్రం వేళ నిర్వహించే ప్రత్యేక తరగతులకు హాజరు సూచించారు. గత రెండేళ్ళుగా జిల్లా పదవ తరగతి ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం వచ్చిందన్నారు. ఈసారి కూడా కష్టపడి హ్యాట్రిక్ సాధించేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం పద్మ పాల్గొన్నారు.





# చిట్టిబాబుపై కేసు నమోదు చేయాలి

**ఫిర్యాదు చేసిన న్యాయవాది రాజ్ కుమార్**

**కలంజ్యోతి, శంకరపట్నం :**

యూట్యూబ్ న్యూస్ డిబేట్ లో రజకులను హేళన చేసే విధంగా చులకన భావంతో మాట్లాడిన సినీ సిని నిర్మాత త్రిపురనేని చిట్టిబాబు పై కేసు నమోదు చేయాలని మానకొండూర్ పోలీస్ స్టేషన్ లో న్యాయవాదులు రాయికంటి కుమార్, మడికొండ రాజ్ కుమార్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ స్ఫూర్తితో సగర్వంగా జీవిస్తున్న రజకులను కించపరిచేలా డిబేట్లో మాట్లాడిన చిట్టిబాబును వెంటనే అరెస్టు చేయాలని, రజక జాతికి చిట్టిబాబు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. లేనిపక్షంలో రాష్ట్రస్థాయిలో నిరసన కార్యక్రమాలు, ఆందోళనలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. చట్టపరంగా చిట్టిబాబు పై కేసు నమోదు చేయాలని మానకొండూర్ సీఐ లక్ష్మీనారాయణకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో రజక సంఘ మండల నాయకులు దండు రాములు, దుడ్డెల శంకర్, దుడ్డెల శ్రీనివాస్ పాల్గొన్నారు.

**క్షమాపణలు చెప్పాలి**

రజకులను కించపరిచే విధంగా మాట్లాడిన చిట్టిబాబు వ్యాఖ్యలను ఖండిస్తూ ఆయన దిష్టిబొమ్మను శంకరపట్నం మండల కేంద్రంలో జాతీయ రహదారిపై దహనం చేశారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున రజకులు ధర్నా రాస్తారోకో నిర్వహించారు. అతడిపై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. చిట్టిబాబు చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని రజకులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు రాసమల్ల శ్రీనివాస్, నాంపల్లి శంకరయ్య, తాడిచర్ల తిరుపతి, కల్లేపల్లి కిరణ్, క్రాంతి కుమార్, నేరెళ్ల సంతోష్, మునిగంటి ఐలయ్య, రాసమల్ల ఎల్లయ్య, సమ్మయ్య, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.






# ఆలయాల్లో కొలను ప్రత్యేక పూజలు

**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్ :**

ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా గాజురామారంలోని డివిజన్ ఉషోదయకాలనీలో ఉన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరిపై స్వామివారి ఆశీస్సులు ఉండాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆకాంక్షించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నరేష్ రెడ్డి, సురేందర్ రెడ్డి, సోమిరెడ్డి నరసింహారెడ్డి, రామ్ రెడ్డి, గోపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సతీష్, నాయకులు చక్రి, సిద్దనోళ్ల సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేవంత్, కేసీఆర్ కుటుంబం

# మధ్య ఒప్పందం

### కేంద్రం మంత్రి బండి సంజయ్

### కేటీఆర్.. తిడుతున్నా రేవంత్ మౌనం ఎందుకు?

### ఏ కేసులోనూ కేటీఆర్ అరెస్ట్ అనుమానమే!



**కలంజ్యోతి, హైదరాబాద్ :**

సీఎం రేవంత్ రెడ్డికి కేసీఆర్ కుటుంబానికి ఏదో ఒప్పందం ఉందనిపిస్తున్నదని కేంద్రం హోమ్ శాఖ సహాయమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 'లొట్టపీసు సీఎం' అని కేటీఆర్ మాట్లాడుతుంటే రేవంత్ రెడ్డి వహిస్తున్న మౌనంపై అనుమానం వ్యక్తం చేశారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో కేటీఆర్‌ని అరెస్ట్ చేస్తారో లేదో కూడా అనుమానమేనన్నారు. ఫార్ములా ఈ రేస్‌లో రూ.700 కోట్లు లాభాలు వచ్చాయంటున్న కేటీఆర్.. అవి ఎక్కడున్నాయో కూడా చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ కాంగ్రెస్ రెండు ఒక్కటే.. కావాలనే ఈ డ్రామాలు ఆడుతున్నాయని విమర్శించారు. కేసీఆర్ కుటుంబాన్ని బీజేపీ వదిలిపెట్టదన్న బండి.. వారి అవినీతిని బయటపెట్టి తీరుతామన్నారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి దీపావళి తర్వాత రాజకీయ బాంబులు పేలుతాయని చేసిన వ్యాఖ్యలను గుర్తు చేసిన బండి దీపావళి పోయింది, ముక్కోటి ఏకాదశి వెళ్లింది.. రేపు సంక్రాతి కూడా పోతుంది.. కానీ అవి పేలవని విమర్శించారు. కరీంనగర్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేస్తామన్నారు. అమృత్ భారత్ స్కీం ద్వారా ప్రధాని మోదీ 1300 రైల్వే పనులను పునరుద్దరిస్తున్నారని అన్నారు. మార్చి లోపు కరీంనగర్ రైల్వే స్టేషన్ ని ప్రారంభించేలా ఆదేశాలిచ్చినట్లు పేర్కొన్నారు. రూ.95 కోట్లతో కరీంనగర్ రైల్వే స్టేషను పనులు జరుగుతున్నాయనీ అన్ని సౌకర్యాలతో మోడల్ రైల్వే స్టేషనుగా రూపుదిద్దుతామని చెప్పారు. కరీంనగర్ ఆర్వోబీ పనులు అప్పటి ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఆగిపోయాయన్నకేంద్ర మంత్రి.. సేతుబంధు స్కీం ద్వారా కేంద్ర ప్రభుత్వం నిధులతో ఆర్వోబీ పనులు చేస్తుందన్నారు. దానికి వందశాతం పూర్తి నిధులు కేటాయించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం చేసే అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం సహకారం ఉండాలని ఆకాంక్షించారు. భూసేకరణ చేయాల్సినది రాష్ట్ర ప్రభుత్వమేనని తెలిపారు. ఉప్పల్ ఆర్వోబీ పనులను ఆరు నెలలలో పూర్తి చేస్తామన్నారు.2027 లోపు కొత్తపల్లి-మనోహరాబాద్ పనులు పూర్తిచేయడానికి టార్గెట్ పెట్టుకున్నామని బండి సంజయ్ చెప్పారు.

# శ్రీవారిని దర్శించుకున్న తహసీల్దార్ పర్వీన్ షేక్

**కలంజ్యోతి, నర్సాపూర్ :**

నర్సాపూర్ నియోజకవర్గంలోని హత్నూర మండల పరిధిలోని కాసాల గ్రామంలో వేంకటేశ్వర స్వామిని తహసీల్దార్ పర్వీన్ షేక్ దర్శించుకున్నారు. వారి కృపా ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆమె కోరుకున్నట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రజలతో కలిసి స్వామివారి దగ్గరికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు.







# శర్వా-37లో

# గ్రేస్ ఫుల్ బ్యూటీ

టాలీవుడ్ చార్మింగ్ స్టార్ శర్వానంద్, రామ్ అబ్బరాజు కాంబినేషన్‌లో రాబోతున్న తాజా చిత్రం 'శర్వా-37'. దీనిని ఏకే ఎంటర్ టైన్ మెంట్స్, అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌స్‌పై అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర నిర్మిస్తున్నారు. అయితే ఎమోషనల్ కామెడీ నేపథ్యంలో రాబోతున్న ఈ సినిమాలో సంయుక్త మీనన్, సాక్షి వైద్య హీరోయిన్లుగా నటిస్తున్నట్లు సమాచారం. శర్వా-37 చిత్రానికి విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్నారు. అయితే ఈ మూవీకి సంబంధించిన టైటిల్, ఫస్ట్ లుక్ జనవరి 14న రాబోతున్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా, ఈ సినిమా సెట్‌లో గ్రేస్‌ఫుల్ బ్యూటీ సాక్షి వైద్య జాయిన్ అయినట్లు తెలుపుతూ చిత్రబృందం ఓ ఫొటోను షేర్ చేశారు. ఇందులో ఆమె వైట్ కలర్ టాప్ పసుపు కలర్ స్కర్ట్ ధరించి మెస్మరైజ్ చేస్తున్నది.